'ప్రజావాణి'పై పట్టింపేదీ?

- వేగవంతమైన పరిష్కారం లేక.. తగ్గుతున్న అర్జీలు
- వందల సంఖ్యలో ఫిర్యాదులు.. పదుల్లో పరిష్కారం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 27: ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం నెలకొంటోంది. వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తుంటే పదుల సంఖ్యలో పరిష్కారం చూపుతున్నారు. గ్రామాలు, మండల స్థాయిలో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభించడంలేదు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పరిష్కారం అవుతుందన్న నమ్మకం లేకుండా పోతోందని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. కొన్ని శాఖల అధికారులు మినహా చాలా వరకు ఆన్ లైన్ లెక్కలతో సరిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదు చేసిన వారికి అవి ఎందుకు పరిష్కారం కాదో 15రోజుల్లో ఆఫీసర్ల నుంచి సమాచారం అందించాల్సి ఉంటుంది. ఇలా సమాచారం ఇస్తున్న దాఖలాలు కూడా కన్పించడం లేదు. దీంతో ఫిర్యాదుదారులు నిరాశకు లోనవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 65 దరఖాస్తులు అందాయి. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ విజయేందిరబోయి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజావాణికి అందిన వినతులు, అర్జీలు కొన్ని ఇలా..

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

పింఛన్ ఇప్పించండయ్యా

మా వయస్సు అరవై ఏళ్లకు పైబడింది. ముంపునకు చెందిన మేము గ్రామ, మండల, జిల్లా అధికారులతో పాటు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలోనూ అర్జీలు సమర్పించాం. మాకు ఇప్పటి వరకు పింఛన్ మంజూరు చేయడం లేదు.

- కృష్ణయ్య, ఆంజనేయులు, శివయ్య, రామచంద్రయ్య, వల్లూరు

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి

ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే, గ్రామస్తుల అభిప్రాయం లేకుండా పరిశ్రమ సామర్థ్యం పెంచుతూ అనుమతులను మరో 20సంవత్సరాలకు పొడిగిస్తూ ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారు. దీన్ని గ్రామస్తులందరం వ్యతిరేకిస్తున్నాం. గ్రామ శివారులోని ఐరన్ కంపెనీ నుంచి నిత్యం వెలువడే కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తుండడంతోపాటు పంటలు ఎండుతున్నాయి. ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

- మోతీ ఘనపూర్ యువత

మోసపూరితంగా పట్టా చేసుకున్నారు

మోసపూరితంగా మాకు వారసత్వంగా రావాల్సిన భూమిని కొందరు అక్రమంగా మాకు తెలియకుండా వారిపేరిట పట్టా చేసుకుని దివ్యాంగులమైన మా కుటుంబ సభ్యులకు కూడు, గూడు, నిలువ నీడ లేకుండా చేశారు. మా తాత బసయ్య పేరిట ఉన్న భూమి ఆయన కొడుకులు ముగ్గురు ఉండగా.. అందులో మా నాన్న బర్రెపోషన్నకు మేం నలుగురు అమ్మాయిలు, ఒక బాబు. నాన్న చనిపోయాడు మాకు పెద్దదిక్కు లేక పోవడంతో దాయాదులు నష్టం చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మాకు న్యాయం చేయండి.

- బర్రెలక్ష్మీదేవమ్మ, కరివెన

వితంతు పింఛన్ ఇస్తలేరు సారూ

నాకు 55 ఏండ్లు. నా భర్త చనిపోయాడు. మరణ ధృవీకరణ, ఆధార్ కార్డు, ఇంటి అడ్రస్, బ్యాంకు ఖాతా, అన్ని వివరాలు అధికారులకు అందజేశా. ఇప్పటికే పదిసార్లు తిరిగా! అయినా కనికరం చూపడం లేదు.

- యాదమ్మ, బీసీ కాలనీ, ఏనుగొండ

కిష్టారం మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జనవరి 27: మండలంలోని కిష్టారం మాజీ సర్పంచ్ నర్సింహులు అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందాడు. మాజీ సర్పంచ్ మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కిష్టారంలోని నర్సింహులు ఇంటికి చేరుకుని పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మారెడ్డి వెంట బాదేపల్లి పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, ప్రణీల్, నాగిరెడ్డి, ఇమ్మూ ఉన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bandakadi Rajender Reddy S/o Bandakadi Hanmi Reddy, aged 57 years, Occ: Agriculture R/o H.No.6-47/1, Mohammadabad Village and Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of non agriculture land an extent of 363 Sq.yards, in Sy.No.1127/E, situated at Mohammedabad Village & Mandal, Mahabubnagar Dist.,
Bounded by: East: Land of Baindla Narsamma, West: 33 Ft. Road, North: Non Agriculture land of Baindla Venkanna, South: Non Agriculture land of Malela Chandra Reddy.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt. Laxmi W/o Sudarshan Goud, aged 33 years, Occ:Coolie, R/o H.No.3-18, Patha Molgara Village Bhoothpur Mandal,Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of dismantled residential house No.263, extent of 150 Sq.yards,Sy.No.27, situated within the limits of Hasnapur village, Bhoothpur Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Plot No. 264, West:Plot No. 262,, North: Plot No. 239,, South: 30 ft road.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jithender S/o Nenavath Subya Rathod, aged 277 years, Occ: Agriculture, R/o H.No.4-16, Julapally Village, Mohammedabad Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of non agriculture land in Sy.No.145/E extent Ac.0-02 gts., equivalent to 242 Sq.yards, situated within the limits of Julapally Village, Mohammedabad Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Non agriculture land of Chatrya Naik, West: Non agriculture land of Gemya Naik, North: 12 Ft. Road, South: Non agriculture land of Ramulu Rathod.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. Katkam Rajyalaxmi W/o Katakam Raghavender, aged 31 years, Occ: House hold, R/o H.No.4-61, Bukkageri, Maddur Village and Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Katakam Raghavender S/o Katakam Satyanarayana, aged 40 years, Occ: Business, R/o H.No.4-79, Maddur Village and Mandal, Narayanpet Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.6-64/2 (dismantled house now as open place), an extent of 195 Sq.yards, situated within the limits of Maddur Village & Mandal, Narayanpet Dist.
Bounded by: East: House of Raghavender, West: House of Golla Hanmappa, North: House of Srinivas, South: GP Road.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Chiluka Vijay Kumar S/o C.Y.Rathnam, aged 48 years, Occ: Business, R/o H.No.8-3-53/3/B, Mettugadda, Panchayath Raj Colony, Mahabubnagar .**Applicant / Borrower,** Chiluka Vinaya Sheela D/o Chiluka Vijay Kumar, aged 23 years, Occ: Student R/o H.No.8-3-53/3/B, Mettugadda Panchayath Raj Colony, Mahabubnagar **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.12-4-100/1/R/1, extent 150 Sq.yards over plot No.187 in Sy.No. 45/A and 45/AA, Ground floor RCC roff plinth area 817 Sq.fts., 1st floor 817 Sq.fts., situated within the limits of yedira Village, Mahabubnagar Mandal & Dist.
Bounded by: East: Plot No.189 & 188, West: Plot No.186, North: 30ft. road, South: Plot No.184
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kalyanikari Jyothi W/o Kalyanikari Nethaji, **Applicant / Borrower,** Kalyanikari Nethaji, S/o Kalyanikari Krishnaji, aged 39 years, Occ: Business, R/o H.No.5-112, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist., **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాంఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of dismantled residential house No.14-8, extent of 242 Sq.yards, situated within the limits of Vattem village, Bijinepally Mandal, Nagarkurnool Dist. Bounded by: East: Open Place of M.Laxmikanth,West: Gram Panchayath road,North: House of Amgoth Shanthi,South: Open Place of B. Sreesailam.
K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Soniya Jabeen W/o Mohammed Omar Shareef, aged 26 years, Occ: Business R/o H.No.19-2-21/23/22, Basharathnagar, Charminar, Falaknuma, Hyderabad. **Applicant / Borrower,** Mohammed Omar Shareef S/o Abdulla Shareef, aged 38 years, Occ: Business, R/o H.No.19-2-21/23/22, Basharathnagar, Charminar, Falaknuma, Hyderabad **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Schedule-1: All that the part & parcel of residential house open plot No.209 an extent 200 Sq.yards inSy.No.461/A, 462, situated within the limits of polepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: 25 ft. road, West: Plot No.202, North:Plot No.210, South: Plot No.208
Schedule-2: All that the part& parcel of residential house open plot No.211 part an extent 200 Sq.yards in Sy.No.461/A, 462, situated within the limits of Polepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: 25ft. Road, West: Plot No.200, North: Plot No.212, South: Plot No.211.
K. CHANDRA MOULI, B.Com., LLB, Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, G. Sai Teja Reddy S/o G. Ravinder Reddy, aged 27 years, Occ: Business, R/o H.No.1-33, Venkatreddypally Village, Gandeed Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** G. Radha Reddy W/o G. Ravinder Reddy, aged 49 years, Occ: House wife R/o H.No.1-33, Venkatreddypally Village, Gandeed Mandal, Mahabubnagar Dist., **Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Residential house No.5-149 over the plot No.10 and 11 total extent 345 Sq.yards. (168+177)
Schedule-1: All that the part & parcel of Plot No. 10 in Sy.No.406/B3 & 406/B4, an extent of 177.50 Sq.yards situated at Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Plot No.11, West: Plot No.9, North:Plot No.12, South:Venkatreddy Road.
Schedule-2: All that the part & parcel of Plot No.11 in Sy.No.406/B3 & 406/B4, an extent of 168.33 Sq.yards situated at Mohammadabad Village & Mandal, mahabubnagar Dist.
Bounded by: East: Plot No.12, West: Road, North: 15 ft. road, South: Plot No.10.
K. CHANDRA MOULI, B.Com., LLB, Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

మా భూమిని కబ్జా నుంచి విడిపించండి

- కలెక్టర్‌కు మొరపెట్టుకున్న బాధిత అక్కాచెల్లెళ్లు

నవాబ్‌పేట, జనవరి 27: తమ భూమిని కబ్జా నుంచి విడిపించి.. తమకు న్యాయం చేయాలని కోరుతూ చౌదూర్‌కు చెందిన బాధిత అక్కాచెల్లెళ్లు పద్మమ్మ, విమలమ్మ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ విజయేందిర బోయిని కలిసి గోడును వెల్లబోసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళ్తే.. మండలంలోని చౌదూర్‌కు చెందిన నిరుపేద డప్పు నర్సయ్యకు 1975లో నాటి ప్రభుత్వం సర్వే నెంబర్ 102లో ఎకరా 20గుంటల భూమిని అందజేసింది. కాగా నాటి నుంచి నర్సయ్య కుటుంబం ఆ భూమిని సాగు చేస్తూ వస్తున్నారు. కాగా నర్సయ్య మృతి తర్వాత వారసత్వంగా అతడి కుమారుడు బుచ్చయ్యకు భూమి పట్టా మార్పిడి జరిగింది. అనంతరం బుచ్చయ్య భార్య సత్యమ్మకు అధికారులు పట్టా చేశారు. సత్యమ్మకు కుమారులు లేకపోవడంతో ఆమె ఇద్దరు కుమార్తెలైన పద్మమ్మ, విమలమ్మకు పట్టా చేయించింది. పద్మమ్మ, విమలమ్మను వేరే గ్రామాలకిచ్చి వివాహం చేశారు. కాగా దేవల్లికి చెందిన ఒక నాయకుడు వృద్ధురాలు సత్యమ్మతో కౌలుకు చేస్తానని భూమిని మాట్లాడుకున్నట్లు వారి బిడ్డలు పద్మమ్మ, విమలమ్మ తెలిపారు. భూమి మాట్లాడుకున్న నాయకుడు అట్టి భూమిని.. పక్కనే ఉన్న ఎన్నారై సాయినాథ్.. ఫామ్‌హౌజ్‌లో కలిపి కబ్జా చేసినట్లు తెలిపారు. మా అమ్మ చనిపోవడంతో.. అట్టి భూమిని కబ్జా చేసి..తమను భూమి వద్దకు రానివ్వడం లేదని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం వహించిన నాయకుడిని అడిగితే మీ అమ్మ భూమి అమ్మిందని దబాయిస్తున్నారని మొరపెట్టుకున్నారు. తమ భూమిని కబ్జాదారుల చెరనుంచి విడిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

కలెక్టర్‌కు మొరపెట్టుకుంటున్న బాధిత మహిళలు

కాకతీయ శిల్పాలపై రంగులు తొలగించాలి

- రంగనాయకుల గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి
- పురావస్తు పరిశోధకుడు డాక్టర్ శివనాగిరెడ్డి

జడ్చర్ల, జనవరి 27: మున్సిపాలిటీలోని రంగనాయకుల గుట్టపై కాకతీయ శిల్పాలపై వేసిన రంగులను వెంటనే తొలంగించాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో శివనాగిరెడ్డి తెలిపారు. సోమవారం శివనాగిరెడ్డి రంగనాయకుల గుట్టను సందర్శించారు. చారిత్రక శిల్పాలు, శాసనాలు, స్థలాలు, కట్టడాలను గుర్తించి గ్రామస్తులకు వాటిపై అవగాహన కల్పించే ప్రిసర్వ్ హెరిటేజ్ ఫర్ పోస్టెరిటీ కార్యక్రమంలో భాగంగా ఆయన గుట్టపై విస్తృతంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా గుట్టపై గల ప్రధాన ఆలయంలో రంగనాయక స్వామి రాతి శిల్పం, గుడి వెనుక 100అడుగుల దూరంలోని మహిషాసురమర్దిని, భైరవ శిల్పాలు క్రీ.శ 13వ శతాబ్ది కాలం నాటి కాకతీయుల కాలానికి చెందినవని తెలిపారు. అదేవిధంగా గుట్టపై విశాల మైన కోట గోడ ఆనవాళ్లు ఉన్నాయని, పునాది కోసం కొండపై ఏడడుగుల విశాలంగా రాతిని మరిచారని అనేక చోట్ల బండలపై ఆనాటి రాతిని చీల్చిన క్వారీ గుర్తులు ఉన్నాయన్నారు. మరో బండపై ఉలితో చెక్కిన విజయనగర కాలపు ఆంజనేయుని రేఖాచిత్రం ఉందని, ఇంకా ఆదిమానవుడు నివసించిన కొండ చర్య ఆవాసాలు ఉన్నాయని తెలిపారు. ఇన్ని ఆకర్షణలున్న రంగనాయక స్వామి గుట్టపై పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విశ్రాంతి భవనాలు, మందిరాలు, ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేసి సాహస క్రీడలు, పిల్లలు ఆడుకునే ఆహ్లాదకర ప్రదేశాలు, భద్రతకు ఇనుప రైలింగ్ ఏర్పాటు చేసి జిల్లాలోనే ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఆలయ పరిరక్షణ కమిటి, జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

శిల్పాలను పరిశీలిస్తున్న శివనాగిరెడ్డి

కొలుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జనవరి 27 : రైతు పండించిన కందులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్తల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం కందులకు క్వింటా రూ.7,550 అందజేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో కందులు విక్రయించిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తామన్నారు. అలాగే నర్వ కేజీబీవీని తనిఖీ చేశారు. విద్యార్థినులకు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా, కార్యదర్శి చంద్రశేఖర్, వైస్‌చైర్మన్ గణేశ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, డైరెక్టర్లు రంజిత్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ఉమర్, శ్రీనివాసులు, నాయకులు మల్లప్ప ఉన్నారు.

ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన

జడ్చర్ల, జనవరి 27: జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఇంటర్వ్యూ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్చర్ల తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, ప్రాంగణ నియామక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ సమన్వయంతో ఇంటర్వ్యూ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుకన్య మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ కల్పనకు సాధారణ విద్యార్హత తోపాటు అదనంగా ఉండాల్సిన సామర్థ్యాల సాధనకు సర్టిఫికెట్ కోర్సులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విద్యార్థులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిలయన్స్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ తౌఫిక్ మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో రాణించడానికి అవసరమైన ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జేఏఎం నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఉపన్యాస సామర్థ్యాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ చైర్మన్ నీతూఅంబాని సహకారంతో కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులకు 41రకాల కోర్సులను ఆన్ లైన్‌లో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు ఆధారిత కోర్సులు, ప్రాజెక్టు రూపకల్పన, నిర్వాహణ, కమ్యూనికేషన్, సైబర్ సెక్యూరిటీ డేటాఎంట్రీ అధునాతన కోర్సులను అత్యుత్తమ శిక్షకులతో అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈఆఫీస్ కొత్త వెర్షన్‌పై శిక్షణ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 27: ఈఆఫీస్ వెబ్ ఆప్లికేషన్ వెర్షన్ సామర్థ్యం పెంచడం తోపాటు పాత వెర్షన్ మరింత ఆధునీకతను జోడిస్తూ అప్‌గ్రేడ్ చేసినట్లు జాతీయ సమాచార కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి ఎంఎస్.మూర్తి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్ ఐసీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాల్లో సామర్థ్యం పెంపునకు ఈ-ఆఫీస్ అప్లికేషన్‌ను మెరుగుపర్చినట్లు తెలిపారు. ట్యూంపరింగ్‌కు అవకాశం లేకుండా ఎన్ఐసీ కొత్త వెర్షన్ తీసుకొచ్చిందన్నారు. సమాచారాన్ని, ఫైళ్లను ఎన్‌క్రిప్టెడ్ ఫార్మాట్‌లో నిల్వ చేసే విధంగానే కాకుండా అత్యవసర సమయాల్లో కూడా రికవరీ చేసేందుకు వీలుగా ఈ-ఆఫీస్ వెర్షన్ రూపొంద